# న్యాయం!

శ్రీ ఆకుమిల్లి విశ్వనాథరావు

కొంజాలో కట్టేసిన మేకపిల్ల స్పష్టంగా "అ...మ్మే, అమ్మే..." అని ఒకటే అరవటం. అది యేడుపేమో? ప్రొద్దుటినించే దానికి అమ్మ కనుపించటంలేదు. మరెక్కడికి పోయిందో తనతో చెప్పకండా? గొంతుకు బద్దలు చేసుకున్నారాదు. ఒహాటే పోవటం పోయింది. తనకెంతో ఆకలేసేస్తోంది. వెళ్లేటప్పుడు కసిన్ని పాలుఅయినా ఇవ్వలేదు. ఈ రాటికి కట్టకపోతే, అమ్మవద్దకు తనయినా వెళ్ళేది. ఎంతగట్టిగా లాక్కున్నా తాడు, ఊడిరావటంలేదు.

మేకపిల్ల "... మే ... మే ..." అంటూ విధివిరామాలులేకండా రాట చుట్టూ అదేతిరగటం, అదేపాడవటం.

"నే మొత్తుకుంటున్నా, ఇనిపించుకుంటేగా? ఆళ్ళసొమ్మంతా, యికేతినేసినట్టు...ఆళ్లేడుత్తారు. యల్లిబతిమాలుకో ఒదిలిపెట్టారు."

కొంజాలోని మేకపిల్ల అరుపుట, యింట్లో పెళ్ళాం రుసరుసలు. వెంకయ్య బుద్ధి మందగించింది. పోయిన మేక సుళువుగా యిల్లుచేరే మార్గం, యేం కనుపించదాయె. తెలిసో, తెలియకో మేక వెళ్ళి వారిపూల మొక్కల్లోపడిన మాట నిజమే. అదేమంత గులాబి మొక్కల్ని తినివేయలేదు, మల్లె అంటున్ని ధ్వంసమూ చేయలేదు, జాజి మొక్కల్ని ఊడలాగనూలేదు, కాకపోతే రెండు, రెండే బంతిమొక్కల్ని ...అయినా చిగుళ్ళను కొరికింది. వారి సొమ్ముకేమీ నష్టంతేలేదు. అంత మాత్రాన వారు మేకను పట్టించిదొడ్లో కట్టేయించారు. తనెంతయిదిగా బ్రతుమలాడినా, ససేమిరా ఇవ్వనన్నారు. దీనిసంగతి పూర్తిగా వారు కనుక్కుంటారట. కనుక్కునేందుకు ఏముంది? అదిచెయ్యని నష్టం కల్పించి నా రుత్తివ రుద్దుతారు. అంతేగా ?

నాయుడుగారింటివద్ద పందిరాటికి కట్టివేయబడ్డ మేక తన్నుచూసి అరవటం, తనవద్దకువచ్చేసే ప్రయత్నంతో ముందుకు గబగబా దూకబోవటం, చూడలేని తనమనసు గుబగుబలాడిపోయింది. తల్లికోసం ప్రక్కన పిల్లలా అరుస్తోంటే, తనకు అన్నంతిన భుద్దికావటంలేదు. నెత్తిని చేతులేసుకు నట్టింట చతికిలబడ్డాడు. ఆ అమాయక జంతువ మేకే తన సర్వస్వం. ఓకొడుకెలా, కూతురులా ప్రేమతో దాన్ని పెంచుకుంటున్నాడే! తన మేకమీద తనకున్న మమత వాళ్ళకెలా తెలుస్తుంది !

"ఎందుకూ, అన్నంకూడ మానేస్తే, ఆదివత్తదా? శతయిదాల సెపుతున్నా ...అమ్మేత్తే గోల తగ్గదని."

వుండుండి ఒక్కోమాట అంటోంది పెళ్ళాం మంగమ్మ.

"నీగోలనీది. అక్కడమ్మా యెలా వుందో అని నేనేడుత్తుంటే......"

అంటూ కసురుకున్నాడు.

"ఆ...కాకేం...అమ్మాయే ...తిగినమ్మాయి—" అంటూ నెత్తిన మెటికలు విరుచుకుంది.

"ఎంకయ్యగోరూ !" బయటఎవరో పిల్చారు. ఏంకొంప 'మునిగిందో అని బయటికెళ్ళారు.

"మునసబుగోరు..యేగిరం, మిమ్మల్ని పట్కోరమ్మన్నారు."

చంకలో కర్రానుకు నిల్చునిలెట్టాడు చెప్పాటికి, వెంకయ్య గుండె జల్లుమంది. తనమేక తగాయిదా మునసబుగారి వరకూ వెళ్ళిందికాబోలు. లేకపోతే యెందుకు ఖబురుపంపుతారు. మునసబుగారంటే ఊరికి పెద్దపులి. ఆయన మాటకి హామరి తిరుగనేదిలేదు. యేంచెయ్య దల్చుకున్నారో ?

"సరే! వత్తున్నానడు !"

కిర్రుచెప్పులు తొడుక్కుని, దణ్ణెంమీది పాతకండవా తలపాగా చుట్టుకుని, కర్ర చేతబట్టుకుని బయల్దేరి వెళ్లాడు. మునసబుగారిలోగిటికి. మునసబుగారి యింటివద్ద......

నాయుడుగారు ధుమధుమలాడుతున్న మొహంతో మునసబుగా

కుర్చీల్లో విశ్రమించారు. నోట్లో కాల్తున్న చుట్టపొగ వస్తావ్ మీసాల్ని ఛేదించుకు బయటికి వస్తోంటే, అరుగు మీద ఇటునటు పచారుచేస్తూ, మధ్య మధ్య నాయుడుగారితో సంభాషిస్తున్నారు. నాయుడుగారి తాలూకు దివాన్, మేక మెడకు కట్టిన తాడు పట్టుకుని అరుగుచివర్న కూచున్నారు. యీపరిస్థితుల్లో వచ్చాడు వెంకయ్య. రూల్సు ర్వవ్యతిరేకం లేకండా ముందుగానే మునసబుగారికి రెండు చేతులూ యెత్తి నమస్కరించాడు, యెత్తిన చేతులు దించకుండానే మునసబుగారు టక్కున నిలబడి—

‘‘యేమోయ్! నువ్వా, నీ మేక, యీవ్యవహారం ఏం బాగుండలేదు.’’

అన్నారు కఠినంగా. నేనేంవిటి చేసాను? అనుకున్నాడు వెంకయ్య మళ్ళా అందుకున్నారు మునసబుగారు—‘‘ఆయన పూల మొక్కలు పాడుచెయ్యటం ... ఇది అయిదో సారట...మరి క్షమించటానికి వీల్లేదు. అయిదు రూపాయ్లు జుల్మానా విధించాం...’’ వెంకయ్య గుండె దడదడలాడింది. దీనంగా అన్నాడు—‘‘తమ సమక్షంలోనే నభద్ధమా జేవాణ్ణిగాను. మేక వారి మొక్కల్లోకి వెళ్ళింది ఇదొక్కసారే...అయినా యేంపాడుచెయ్య...’’ మాట పూర్తికాకుండానే నాయుడుగారు ఉగ్రులై— ‘‘జూతాకోర్! ఎన్నిసార్లు మామనిషి కట్టివదిలేశాడు!’’ ‘‘నాల్గుసార్లు!’’ అంటూ పక్కనించ సాక్ష్యంపలికాడు ఆళ్ళ మనిషి. దాంతో మున్సబుగారు ప్రళయమూర్తులే అయిపోయి...

‘‘దొంగమాటలు చెబుతావురా? పో, అయిదురూపాయిలిచ్చి మేకని తీసికెళ్ళు., రేపటివరకు గడువు. యివ్వకపోతే రేపు మేక అమ్మివేయబడుతుంది.’’ ఇది మున్సబుగారి కఠినశాసనం. తనమాటను, వినేవారులేరు. తన మొర ఆలకించేవా రంతకన్నా లేరు.

తన కసలు ఇక నక్కడ మాట్లాడేందుకే అవకాశంలేదు. మేకచేసిన ఆచిన్నితప్పుకు తన కయిదు రూపాయ్లు జుల్మానా! మూడుముక్కల్లో మున్సబుగారు తీర్పుయిచ్చారు. ఇందులో మున్సబుగారి వనాల్సిందేంలేదు. ఆతప్పు ఆయన్దికాదు. ఆయనకు అలాటి అధికారాన్ని అక్కడ యిచ్చినవారిది.

కృంగిపోయిన శక్తుల్తో తలవంచుకుని ఇంటికి వచ్చేశాడు. అయిదు రూపాయ్లుకాదుకదా, అయిదణాలయినా తన దగ్గరలేవు. యెక్కణ్ణో పనిచేసి పావలడబ్బులు తెచ్చుకుని కాలాన్ని వెళ్ళబుచ్చే తనకి యీనాడు ఒక్కసారిగ అయిదురూపాయిలు ఎక్కణ్ణించి వస్తయ్!

ఒక్కటే బెంగపట్టుకుంది. మరి ఆరాత్రి నిద్రపట్టనేలేదు. కొంజాలోనిపిల్ల ఒక్కటే యేడవటవటం తెల్లారిప్రొద్దుట, అయిదు రూపాయ్లు కోసం విశ్వప్రయత్నమూ చేసాడు. అప్పుపుట్టలేదు. అవ్వాళంతా మనసు, మనసులోలేదు. ఎలా వెళ్ళిందోరోజు వెళ్లిపోయింది. మూడవనాడు మునసబుగారివద్దనించి బబురు— నియమిత కాలంలో నువువచ్చి సొమ్ము చెల్లించి మేకను తీసుకువెళ్ళలేదు కనుక బహిరంగముగా రు 10 లకు వేలంవేయబడినది, గాన వెంటనేవచ్చి మిగిలిన అయిదు రూపాయిలు తీసుకువెళ్ళవలెను—యీ ప్రకారంగా పంపించారు కాయితం. వెంకయ్యకు అనుకోకండా కళ్ళవెంబడి నీళ్ళుకారినయ్. ఆ వచ్చినమనిషితో అన్నాడు. ‘‘ఆ అయిదూ, కూడా వారినే తీస్కోమను. ఇంతకంటె చెడిపోను. నాతల్లి...ఎక్కడున్నా... బతికుంటే...నాకదేచాలు ... ఇదిగో, మొన్నటిన్నించే పాల్లేవ్ ... యీపిల్లని కూడ తీసుకెళ్ళి ... ఆపాడుకున్నవానికిచ్చెయ్...’’ రాటనున్న మేకపిల్లను కూడ విప్పి ఓసారి వళ్ళంతా నిమిరి ముద్దుపెట్టి ఆవచ్చినవారి చేతులో పెట్టాడు. మంగమ్మ రాతి బొమ్మలా నిలబడి సోద్యం చూస్తోంది. యీ దృశ్యాన్ని. అమాయకహృదయాలు.

(జరిగినదాట్లో ఇదొకటి)

---

## కారణం

జడ్జి—నువ్వు అతనివాచి యెందుకు కౌగిలించావు? నిజముచెప్తే వదిలిపెట్టాను.

దొంగ—(నవ్వుతూ) టైముచూడటానికండి.